
# జ్వలిత వసంతం

ఆర్. ఎస్. కృష్ణమూర్తి




తెగ శ్రమపడి అలసిపోయేదిగాని పోల్చు కోలేకపోయేది. ఆ ఆ కా రా లు ఎన్నో ప్రశ్నలు వేసి, ప్రలోభపరచి వేధించేవి. ఆశ్చర్యం. భయం. ఆ ం దో ళ న....ఏం చెయ్యాలో తోచేదికాదు. తెలివి వచ్చేసేది. మరి నిద్ర పట్టేదికాదు. భయంతో బిక్కు బిక్కు మంటూ తెల్లవార్లూ గడపవలసిందే.

తోటి ఉద్యోగస్తుల్లో స్త్రీలు ఎవరూలేరు. మి గ తా వా ళ్ళు ఆమెతో మాట్లాడడానికి ప్రయత్నించినా స్వభావంగా ఆ ప్రయత్నాలను త్రుంచేసి వాళ్ళందర్నీ దూరంగానే వుంచేది. తనకి వచ్చే విచిత్రమైన అర్థం లేని కలలు ఎవరితోనైనా చెప్పుకుంటే బాగుండుననిపించినా ఏదో సిగ్గూ బిడియం ఆవరించి ఎవరికీ ఏమీ చెప్పలేక మనసు లోనే కుమిలేది.

* * *

ఆ రోజు మో హ న రా వు ఆఫీసులో చేరాడు. అతను ఢిల్లీ ఆఫీసునుంచి ట్రాన్స్ ఫరయి వచ్చాడు. అందరి దగ్గరకూ వెళ్ళి తన్నుతాను పరిచయం చేసుకుంటున్నాడు. వసంత దగరకు కూడా వచ్చాడు. అతడ్ని చూసింది వసంత.



లండన్ లో శ్రీ బాపు

రా ... ం
...ంగు అవే కళ్ళు... అన్నిటికీ ముంద
ుదే నవ్వు.

వసంత ఆఫీసులో కూర్చున్నంతసేపు ఆలోచనలు గతంలోకి పరుగులు తీస్తూనే వున్నాయి కళ్ళాలు బిగించి ఆపలేక సతమతమైపోయింది అప్పుడప్పుడూ ఆగకుండా వరదల్లా ముంచుకొస్తున్న ఆలోచనల ప్రవాహానికి ఆనకట్ట కట్టలేక టేబిల్ మీద ఫైళ్ళన్నీ అలా వదిలేసి ఇంటికొచ్చి పడింది.

తలుపు తాళంతీసి మంచంమీద వాలబడింది ఏదో కలవరం.... తపన .. బాధ ఏమిటది? ఏం చెయ్యాలి?.... ఎలా దీన్ని వదుల్చుకోడం?.... ఎలా?.... ఎలా? ఎలా?....

గబ గబ ట్రంకుపెట్టె తెరిచింది. ఫొటో ... ... పట్టుకుని చూస్తోంది ఒక్కొక్క ఫొటోతో బాటు గతంలోకి పరుగులు తీసి తిరిగి రాకుండా వుండటానికి విశ్వప్రయత్నం చేసి విఫలురాలవుతూ అలసిపోయింది ఎప్పుడు నిద్రపట్టిందో ఆమెకే తెలియదు.

*  *

తలుపు చప్పుడవుతోంది.

గబగబ లేచి తలుపు తీసింది వసంత.

ఎవరూ లేరు.

తలుపు వేసి వెనక్కి తిరిగింది

మళ్ళీ తలుపు చప్పుడు. మళ్ళీ తలుపు తీసింది.

ఎవరూ కనబడరేం?

వీధిలోకి వచ్చింది. ఎండ వెలుగు కళ్ళలోపడి కళ్ళు చెదిరాయి.

వళ్ళు కాలేటంతగా అబ్బ! ఏమిటీ ఎండ?

ఎవరింతకీ తలుపు కొట్టింది?

వీధంతా నిర్మానుష్యంగా వుంది. ఎంతో నిశ్శబ్దంగా కూడా వుంది.

ఆ పక్క ఇల్లూ, ఈ పక్క ఇల్లూ అన్ని ఇళ్ళ తలుపులూ తెరిచేవున్నాయేం?

ఏ ఇంట్లో చూసినా ఎవరూ కనబడరేం? ఊరంతా ఖాళీ చేసి పోలేదుకదా?

ఎటో నడుస్తోంది. ఎక్కడికి వెళ్తోంది తను?

ఏదో తెలియని శక్తి ఎక్కడికో తీసుకుపోతూంది.

ఎక్కడకు?.... ఎక్కడకు? .... అబ్బ! ఎండ!

ఒక పక్క భయం. ఇంకో పక్క ఆశ్చర్యం.

ఏమిటిది పట్టపగలే వింత!.... ఒక్క మనిషన్నా కనబడడేం?

తనని ఏకాకిగా చేసి ఎడార్లాంటి ఈ ఊళ్ళో వదిలేసి

ఊరు ఊరంతా ఏ గంగలో కలిసిపోయింది?

దాహం! అబ్బ! నాలిక పిడచగట్టుకుపోతూంది.

ఎక్కడా నీటి చుక్కైనా దొరకదు.... ఇప్పుడేం చేసేటట్టు?

ఎవరు తనకి సహాయం?.... ఎవరు తనకి ఆసరా? ...

సానుభూతీ, సహాయం, దయా, జాలీ ప్రేమా-

ఎవరు? ఎవరు? ఎవరిస్తారు నాకు?.... ఒక్కరూ లేరా?

ఏమిటది? అమ్మో! ఎంత పెద్దకారో!! కారా ఏరోప్లేనా?

ఎంత జోరుగా వస్తూందో? అమ్మో! నామీదకే వస్తూంది....

ఆశ్చర్యం! ఆ కారు ఇక్కడే ఆగింది.

కారు లోపల ఎంత బాగుందో!.... ఎంచక్కని వెల్వెట్ కుషన్ సీట్లు! సెట్లా అవి పరుపులా!.... అందులో కూర్చుంటే!.... ఎంత హాయిగా వుంటుంది?!

ఒక్కసారి.... ఒక్కసారి....అందులో ఎక్కనిస్తే?

ఈ ఎండలోంచి, ఈ దాహంలోంచి ఈ బాధలోంచి, ఈ నరకం లోంచి సర్వస్వాన్నీ మరచిపోయి, హాయిగా అందులో సేద దీర్చుకోనిస్తే!

ఎవరా లోపల?.... ఎవరో జ్ఞాపకం వచ్చి చావదేం?

ఎవరు నన్ను రమ్మని ఆహ్వానిస్తున్నది? చెయ్యి అందిస్తున్నది ఎవరు?

ఆ! జ్ఞాపకం వస్తూంది.... అతనే.... అవును.... అతనే.

సందేహంలేదు అతనే అతనే....

మోహనరావు.... కాదు.... రామారావు....

కాదు కాదు ఎవరు మరి? ఎవరు? ఎవరు? మోహనరామారావు .అవునతనే! అమ్మో! అతను నా వెంట పడుతున్నాడే.... పరుగెత్తాలి, పారిపోవాలి....

పరుగు పరుగెడతాను. శక్తి వున్నంత వరకూ కంఠంలో ప్రాణం వున్నంత వరకూ పరుగెడతాను. నీకు దొరకను.

కాళ్ళు ప్రతిఘటిస్తున్నాయి. అయ్యో! అలసిపోతున్నాను.

అతనికి దొరికిపోతానేమో!

పరుగు..పరుగు ... వేగం ఇల్లు చేరాలి.

వచ్చేశాను హమ్మయ్య! ఈ సందు తిరి

WHEN NATURE FAILS

మరింత ఎత్తు, పొడుగు కాగలరు 2 నుండి 8 అం. వరకు హామీ.

H New Super Hight For Super Heightness)

మీరు పొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితి లేదు. స్త్రీలు పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popu-lar people 1 phail (20 T A B. S) Rs.7-50 advance By M.O. 3 Phails (60 Tabs Rs. 15/- money order by advance.

M/s London Commercial Coy
Beat No 1, House No 3883 X
Ambalacantt—133001 N. 1)
Correspond in English(AJW/12/78)

A.J.W/1/79

గితే మన వీధే మరింక ఫర్వాలేదు సందు తిరిగిపో... ను.

అమ్మో ఆ కారు ఇటే వస్తోంది ఎంత పొగో! ఊరంతా పొగ కమ్మేసి... మీది మీదికి వస్తూంది. అవేమిటా డబ్బాలు. ఆ డబ్బాలెక్కడివి?.... ఆ డబ్బాలు ఎలా దొర్లుతూ పెద్ద శబ్దం చేస్తున్నాయో!

డబ! డబడబ ! డబడబ డబడబ!!!

ఊరంతా ఏమిటా చప్పుళ్ళు? ఏమిటా చాటింపులు?

అడుగో. అతనే మోహన్రామారావ్.

ఏమిటలా మీది మీదికి నడుపుకు వస్తున్నా... కారుని?

తొక్కించెయ్యడు గదా? పక్కకి తప్పుకోవాలి. ఈ ఇంటరుగు మీదికి ఎక్కుదాం.

అమ్మో! ఆ కారు అరుగుమీదకూ్కడా నడుపు కొచ్చేస్తున్నాడే....తొక్కించెయ్యడు గదా? దాని కిందపడి నలిగిపోను గదా!

పారిపోవాలి.... పారిపోవాలి ..అయ్యో! అడుగు పడదేం?

అయ్యయ్యో నాకేం దారి భగవంతుడా!

దాహం.... ఎండ... కారు వెల్వెట్ కుషన్లు.... హాయి.... పొగ.... డబ్బాలన్నీ దొర్లి మీద పడుతున్నాయి.

డబ డబ డబ డబ!

అ....మ్మో!

* * *

వసంత సూపరింటెండెంట్ టేబిల్ దగ్గరకు వెళ్ళి అటెండెన్సు రిజిష్టరులో సంతకంచేస్తూ వుంటే పన్నెండు కొడుతూంది ఆఫీసు గడియారం.

"ఈ ఆఫీసులో కొంతమంది ప్రత్యేక ఉద్యోగులకు పన్నెండింటికి ఆఫీసు తెరుస్తార్లా వుందే" మోహనరావు పక్క క్లర్కుతో అంటున్నాడు.

"ఇంత లేటయిందేం వసంతగారూ! నిన్నసుకూడా మధ్యాహ్నం చెప్పకుండా వెళ్ళిపోయారు" అన్నాడు విశ్వనాధం.

వసంతకు రాత్రంతా నిద్రలేదు. దాని మీద పుండుమీద కారం జల్లినట్లు ఇదొకటి!

"అవసరాలు అందరికీ వస్తాయి. అందరూ ఎప్పుడో ఒకప్పుడు ఆలస్యంగానూ వస్తారు. ముందుగనూ వెళ్తారు. అంత మాత్రానికి సంజాయిషీలు ఇచ్చుకో నక్కర్లేదు" అని విసురుగా అంది వసంత.

దీనికి విశ్వనాధం ఏం సమాధానం చెప్పేవాడోగాని.

"గురూగారూ ! ఈ ఆఫీసుకి సూపరింటెండెంట్ అసలింతకీ ఎవరండీ !" అని మోహనరావుఅమాయకత్వంనటిస్తూ తోటి క్లర్కుతో గట్టిగానే అనేవాడు.

"మిషర్ రావ్! మీరు... అభిరామాయణం చాలించి మీ పనేదో చూసుకుంటే మంచిది" అన్నాడు విశ్వనాధం కటువుగా లోపల్లోపల అతనన్న మాటలకు కోపంతో ఉడుకుతూనే.

"వసంతగారూ! ఇకనుంచి మీరు ముందుగా ఆఫీసు వదలాలన్నా.ఆలస్యంగా రావాలన్నా ముందు పర్మిషన్ తీసుకోవాలి. ఇది ఆఫీసు రూలు డిసిప్లిన్ లేకపోతే ఆఫీసులో పని నడవదు" అన్నాడు వసంత వైపు తిరిగి.

వసంతకు చిర్రెత్తుకొచ్చింది.

"ఒక్కరోజు ఆలస్యం అయితే ఇంత ఆర్భాటం దేనికి? అందర్లాగా నేనూ వస్తున్నాను పోతున్నాను. మిగతా అంతా లేటుగా వస్తే అడగరేం? ఆ బిల్ క్లర్కు మధ్యాహ్నం మూడింటినుంచీ ... గైరుహాజరే అప్పుడు డిసిప్లిన్కి రాని భంగం నేను ఒక్కపూట ఆలస్యంగావస్తే వస్తుందేం? ఆడదాన్ననేకదా ఇంత రభస.. ఇదిగో ఇవాళకి నా కాజువల్లీవు అప్లికేషన్." విసురుగా కాగితం విశ్వనాథం టేబిల్ మీద పెట్టి చరచరా వెళ్ళిపోయింది వసంత.

* * *

మర్నాడు ఠంచనుగా పదింటికల్లా ఆఫీసుకు వచ్చింది వసంత. సూపరింటెండెంట్ విశ్వనాథం ఇంకా రాలేదు. అటెండెన్సు రిజిష్టరులో సంతకం చేస్తున్న


చలిమండ బెణికిందా?



బాధ నివారణ కోసం
అయొడెక్స్
రుద్దటం అవసరం

ఇతర ఆయింట్మెంట్స్ మీకు బాధనుంచి ఉపశాంతిని యియ్యవచ్చు. అయొడెక్స్ ఉపశాంతిని యిస్తూ, బాధను నివారిస్తుంది. దీనిలో అయొడిన్ ఉంది గనక.


కండరాల నొప్పులకూ, కీళ్ళ నొప్పులకూ ఒకే ఒక ఆయింట్మెంట్-అయొడెక్స్.






అయొడెక్స్-మిమ్మల్ని మళ్ళీ చురుకుగా పనిచేసేలా చేస్తుంది.

లింటాస్-IO DEX.3-75 TL




వసంతకు మెరుపులా ఒక ఆలోచన వచ్చింది. రెడ్ పెన్సిల్‌తో ఎటెండెన్సు రిజిష్టరులో విశ్వనాథం పేరుకి ఎదురుగా పెద్ద ఇంటూ మార్కు పెటింది

"వసంతగారూ! ఈ ఫైలు మీరు రాగానే ఇవ్వమని విశ్వనాథంగారు చెప్పారు నిన్న వచ్చిందీ డీవో లెటరు. దీనికి రిప్లై ఇవాళ పదకొండుకల్లా ఇవ్వాలట. నా పోర్షను రిప్లై నిన్ననే తయారు చేసేశాను మీ పోర్షను రిప్లై తయారుచెయ్యండి" అన్నాడు మోహనరావు ఫైలు అందిస్తూ.

వసంత తలెత్తి అతనివైపు చూసింది

అతను చిరునవ్వు నవ్వుతూ అంటున్నాడు. "నిన్న పాపం విశ్వనాథంగార్ని హడలగొట్టేశారనుకోండి! తల దిమ్మెత్తిపోయి రోజల్లా ఒక్క కాగితం ముట్టుకుంటే ఒట్టు!" మోహనరావింకా ఏదో చెప్పుకుపోతున్నాడు. వసంతకేం వినబడడం లేదు.

పరుగు....పరుగు.... వెనక్కు.... వెనక్కు....వెనక్కు పరుగెడుతూంది వసంత మనసు.

రామారావు. మోహనరావు. మోహనరామారావ్.

కారు. పొగ. దాహం. మంట.

మోహనరావు ఎప్పుడు వెళ్ళిపోయాడో తన సీటోకి?

"ఏమిటిది? ఎవరు పెట్టారీ ఇంటూ మార్కు?" ఎటెండెన్సు రిజిష్టరు పట్టుకుని ఇంచుమించు అరుస్తున్నాడు విశ్వనాథం.

ఎవరూ మాట్లాడలేదు.

"ఎవరూ మాట్లాడరేం? ఆ పని చేసిన దెవరో చెప్పే ధైర్యంలేదా?"

"లేకేం! నేనే పెట్టాను" చాలా శాంతంగా చెప్పింది వసంత.

"మీరా!" ఆశ్చర్యంతో అడిగాడు విశ్వనాథం. "నా పేరెదురుగా ఇంటూమార్కు పెట్టడానికి మీకేం అధికారం వుంది....? ఎందుకు పెట్టారు?" గద్దించాడు మళ్ళీ.

"రూలు అందరికీ ఒకటే. ఎవరు లేటుగా వచ్చినా లేటే. రూలుకి వ్యతిరేకమే"

"అంతవరకూ వచ్చిందా? ఇవాళ ఇటో, అటో తేలిపోవాల్సిందే" అంటూ ఎటెండెన్సు రిజిష్టరు తీసుకుని మేనేజర్ గదిలోకి వెళ్ళాడు విశ్వనాథం.

ఆఫీసు అంతా ఈ వినోదం తిలకిస్తూ ఆనందిస్తున్నారు.

నిజానికి విశ్వనాథం ఆ ముందు రోజే లేటు పర్మిషన్ తీసుకున్నాడు!

మరో పది నిముషాలలో విశ్వనాథం మేనేజరు గదిలోంచి వచ్చి సీరియస్‌గా మోహనరావును ఉద్దేశించి అడిగాడు- "మోహనరావుగారూ నిన్నను మీకిచ్చిన అర్జెంట్ ఫైలు తీసుకుండి. ఆ రిప్లై తయారైందా?"

"నా రిప్లై రడీగానే వుందండీ. వసంత గారు ఇంకా రిప్లై ఇవ్వలేదు. ఫైలు ఆవిడ దగ్గరే వుంది" అన్నాడు మోహనరావు.

"వసంతగారూ, ఆ ఫైలిలా తీసుకు రండి!"

వసంత ఫైలు తీసి ఇచ్చింది.

"మీ రిప్లై ఏదీ?"

"ఇంకా తయారుకాలేదు."

"అదే ఎందుచేతని? పదకొండు కల్లా కావాలని చెప్పానే. మిష్టర్ రావ్! మీ రీమెతో చెప్పలేదా""

"చెప్పానండీ. ఉదయం పదింటికే ఫైలిచ్చాను" అన్నాడు మోహనరావు.

ఏం చెప్తావన్నట్టు వసంత వైపు చూశాడు విశ్వనాథం.

"ఇంకా ఫైలు చూడలేదు. ఇలా ఇవ్వండి. రిప్లై రాసిస్తాను" అంది వసంత.

"పదింటి నుంచీ ఇప్పటివరకూ ఏం చేస్తున్నట్టు? లేకపోతే ఇంకా ఆఫీసు తెరవ లేదనుకుంటున్నారా?" వ్యంగ్యంగా అన్నాడు విశ్వనాథం.

వసంతేం తక్కువ తినలేదు.

"అవునండీ! మా సూపరింటెండెంట్ గారు ఇప్పుడే వచ్చారు. ఆయనెప్పుడొస్తే అప్పుడేగదా ఆఫీసు తెరిచేది! అందుకని ఊరుకున్నా!" అంది అంత వ్యంగ్యంగానూ.

విశ్వనాథం అగ్గిరుద్రుడయ్యాడు. ఇలా ఒక స్త్రీ తన పైఉద్యోగస్తులతో మాట్లాడడం అతని అనుభవంలో లేదు.

"ఐ డోంట్ టాలరేట్ దిస్ కైండాఫ్ ఇన్సబార్డినేషన్!" అని అరిచాడు తర్వాత మోహనరావుని పిల్చి. "మిష్టర్ రావ్! షీ కాంట్ డూ ఎనీథింగ్! హేవ్ పిటీ ఆన్ హర్ ఆమె పోర్షనుకూడా రిప్లై మీరే తయారుచెయ్యండి. దయ చూపించి ఉద్యోగం ఇస్తే ఇలాగే నెత్తికెక్కుతారు" అని అతనికి ఫైలు అందించాడు.

"నో బడీ నీడ్ పిటీ మీ ఆర్ హెల్ప్ మీ నా పని నేనే చేసుకోగలను. ఆ ఫైలిలా ఇవ్వండి" అని వసంత విసురుగా ఫైలు అందుకోబోయింది. తొందరలో అంతకు ముందే ఫైలు అందుకున్న మోహనరావు చెయ్యి దొరికింది ఆమె చేతికి! అసలే మండిపడుతున్న విశ్వనాథానికి వసంతపై కసి తీర్చుకోడానికింకో అవకాశం దొరికింది.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యము చేయబడును.
వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి.

డా॥ దేవర, ఫోన్ 551, మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి: 26, న్యాబోగి రోడ్, మద్రాసు-17

"లవ్ సీన్లకు వేరే జాగాలున్నాయి. ఇది ఆఫీసు. సవ్యంగా మసులుకోడం నేర్చుకోండి! బిహేవ్ యువర్ సెల్ఫ్!" అన్నాడు వసంతవైపు తిరిగి గట్టిగా.

సిగ్గుతో చచ్చిపోయి సీట్లో కూలబడింది వసంత.

మధ్యాహ్నం రెండు గంటలకి వసంత టేబిల్‌మీద సర్దంగా వుంది ఛార్జిషీట్! క్రమశిక్షణకి విరుద్ధంగా ఆఫీసులో ప్రవర్తించినందుకు ఆమెపై చర్య ఎందుకు తీసుకోరాదో సంజాయిషీ అడుగుతూ. ఆ మెమో తీసుకుని తిన్నగా ఆఫీసు మేనేజరు గదిలోకి వెళ్ళింది వసంత. మేనేజర్ గదిలో ఇంకా ఎవరో పెద్దమనుషులు కూర్చుని వున్నారు.

"న్యాయాన్యాయాలు చూడకుండా, మంచీ చెడూ విచారించకుండా ఈ ఛార్జిషీట్ ఎందుకిచ్చారు? ఇదంతా అబద్ధం. విశ్వనాథం కల్పించాడు" అంది.

ఆమె ధైర్యం చూస్తే ప్రధాన మంత్రికైనా అతి సునాయాసంగా ఎదురు చెప్పగలదేమో అనిపిస్తుంది ఈ క్షణంలో.

భర్తను పోగొట్టుకున్న నిర్భాగ్యురాలు. తోడు లేనిదీ ఐన ఒక ఆడదాన్ని లా హింసించడం ఘోరం. అన్యాయం" అంది.

"విశ్వనాథం కళ్ళు నామీద పడ్డై. ఎలాగైనా నన్ను లొంగదీసుకోవాలని చూస్తున్నాడు. అందుకే ఈ విధంగా కక్ష తీర్చుకుంటున్నాడు. రోజూ ఇలానే ఏడిపిస్తున్నాడు" అంది.

"అతడి వరస ఇలానే వుంటే ఏనుయ్యో గొయ్యో చూసుకోడమో, ఏ రైలు క్రింద పడడమో తప్ప వేరే దారి లేదు. అలా జరిగితే దానికి బాధ్యతమీదే!" అంది.

చెపుతున్నంతసేపూ కళ్ళవెంట ధారాపాతంగా నీళ్ళు కారుతూనే వున్నాయి. చెప్తున్నవన్నీ అబద్ధాలనీ తెలుసు. ఇవాళ ఆమెకేదో శివమెత్తినట్టుగా వుంది ఎందుకలా ప్రవర్తిస్తూందో ఆమెకే తెలియదు!

ఆఫీసు మేనేజరు చాలా కంగారుపడ్డాడు. ఇటువంటి సన్నివేశాలను ఎలా మేనేజ్ చెయ్యాలో అతను ఏ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్‌లోనూ నేర్చుకోలేదు. ఎటూ చెప్పలేక తికమక పడ్డాడు. ఆఖరికి ఇంకో సెక్షనుకి ట్రాన్స్‌ఫర్ చేశాడు ఇక ముందైనా జాగ్రత్తగా మసలుకోమని హితవు చెప్పి పంపించాడు.

ఆ రోజే మోహనరావు పదిరోజులు శలవుపెట్టి స్వంత పనిమీద పై ఊరు వెళ్ళాడు.

* * *

వారం తిరగకుండా వసంత ఆఫీసులో అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేసింది. చక్కగా పెళ్ళికూతుర్లా ముస్తాబై వచ్చింది. ఆఫీసులో అందరికీ పార్టీ ఇచ్చింది. స్వయంగావచ్చి ప్రత్యేకించి విశ్వనాథాన్ని ఆహ్వానించింది. నవ్వుతూ తుళ్ళుతూ అందరితో సరదాగా మాట్లాడింది. పార్టీ అయాక ఒక ప్రకటన చేసింది.

"వాచీలో చిన్నముల్లూ, పెద్దముల్లూ లాంటి బంధమే జీవితంలో వివాహబంధం పెద్దముల్లు ముందుకు నడుస్తూ, చిన్నముల్లుని చేయి పట్టుకుని నడిపిస్తుంది రెండిట్లో ఏది పోయినా రెండో ముల్లు నడుస్తూనే వుంటుంది వాచీకి వున్నంత కాలం. కాని దానికి చైతన్యం కొరవడుతుంది. ఆ గమనానికి అర్థమూ వుండదు. అలాగే భార్యాభర్తలలో కూడాను. ఎవరు పోయినా రెండోవారి జీవితానికి అర్థం వుండదు. అందుకే నేను మళ్ళీ వివాహం చేసుకుంటున్నాను."

అంతా చప్పట్లు కొట్టారు. కాంగ్రాట్యులేషన్స్ చెప్పారు. వరుడెవరో చెప్పమన్నారు

చెప్పి మరోసారి అందర్నీ ఆశ్చర్యంలో ముంచింది.

ఇంకెవరో కాదు-వరుడు మోహనరావే! ఇంకో విశేషం కూడా వుంది. మోహనరావు స్టేట్ బ్యాంకులో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యాడు. ఆర్డర్లు తెచ్చుకోడానికే అతను వెళ్ళాడు. తిరిగి రాగానే ఇద్దరూ రిజైన్‌చేసి వెళ్ళిపోతారు.

అందరూ మరొకసారి ఇద్దర్నీ అభినందించారు. మళ్ళీ ఇంకోడిన్నరు పార్టీ ఇవ్వాందే వదలం అన్నారు. ఆ మర్నాటి నుంచీ వసంతకూడా శలవు పెట్టేసింది!

* * *

మరో రెండు రోజుల్లో ఊరినించి తిరిగి వచ్చిన మోహనరావు సంగతులన్నీ విని తెల్లబోయాడు! వసంత మీద విపరీతమైన కోపం వచ్చిందతనికి. తననిలా రచ్చకీడ్చడంలో ఆమె ఉద్దేశం ఏమిటో ఎంతగింజుకున్నా బోధపడలేదు. సంగతేమిటో తెల్సుకుందామని అతను వసంత ఇంటికివెళ్లాడు.

తలుపుకు వేళ్ళాడుతూ నిశ్శబ్దంగా స్వాగతం పలుకుతున్న పెద్ద తాళం కప్పను చూసి అయోమయంగా నిల్చుండి పోయాడు మోహనరావు!

"భరించలేని బాధ కలిగినప్పుడు మనిషికి స్పృహ తప్పినట్టుగానె భరించలేని ఆలోచనలు కలిగినప్పుడు బుద్ధి కూడా స్పృహ తప్పుతుంది" అని కొడవటిగంటి కుటుంబరావు చెప్పిన సంగతి అతనికి తెలియదు! ★



"పందానికి రెడీ!" చిత్రం : గోలి శంకరరావు, తెనాలి

క్రిస్టమస్, సంక్రాంతి పండుగల సందర్భములో

రమణీయమైన ఛాయలలో యువతరం

కోరుకునే గ్వాలియరు మిల్లువారి డార్క్ పాథ్, సిల్వర్ టచ్, ట్రిపుల్ క్రౌన్, టెరీవూలు సూటింగ్స్ సరిక్రొత్త డిజైనలలో స్టాకు వచ్చినది. బిల్లు అమౌంటుపై నిర్ణయించిన బహుమతులను పొందండి.

గ్వాలియర్ సూటింగ్స్ షోరూం

శ్రీ లక్ష్మి A. C. కొత్తగూడెం.